అసమానతలు లేని అభివృద్ధి కోసం

- నేడు, రేపు ఉమ్మడి జిల్లాలో సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర
- విజయవంతానికి నాయకుల పిలుపు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజా రక్షణ భేరి పేరుతో సిపిఎం చేపట్టిన బస్సు యాత్ర సోమ, మంగళవారాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో సాగనుంది. ఈ బస్సు యాత్ర సందర్భంగా నిర్వహించే సభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు...

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ప్రజా రక్షణ భేరి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాల నుండి బస్సు యాత్రలు నిర్వహించనున్నారు. అందులో రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన బస్సు యాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు రోజుల పాటు సాగనుంది. బస్సు యాత్ర సోమవారం ఆదోని పాత బస్టాండ్ నుంచి ప్రారంభం కానుంది. ఉదయం ఆదోనిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం కర్నూలులో బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభల్లో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే ప్రధాన వక్తగా హాజరై మాట్లాడనున్నారు. తొలి రోజు కర్నూలు జిల్లాలో, రెండో రోజు నంద్యాల జిల్లాలో ఈ బస్సు యాత్ర సాగనుంది. తొలి రోజు ఆలూరు, పత్తికొండ, కోడుమూరు మీదుగా కర్నూలు వరకూ బస్సు యాత్ర సాగనుంది. రెండో బస్సు యాత్ర నందికొట్కూరు, ఆత్మకూరు మీదుగా నంద్యాలకు చేరనుంది. ఈ బస్సు యాత్ర ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని, బిజెపితో అంటకాగుతున్న రాష్ట్రంలోని ప్రధాన పార్టీల వైఖరులను ఎండగట్టనున్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలనే తపన తప్ప ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి పట్టడం లేదు. ప్రజా సమస్యల వైపు ప్రజల ఆలోచన మళ్లింపజేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం గురించి చెబుతూ రాష్ట్రంలోని పార్టీల వైఖరి గురించి ప్రజలను చైతన్య పరచడమే బస్సు యాత్ర ప్రధాన ఉద్దేశం. ఆదోని నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్ర మొత్తంగా 11 రోజుల పాటు సాగనుంది. ఈ బస్సు యాత్రకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ బాధ్యులుగా వ్యవహరించనున్నారు. ఆయనతో పాటు వి.కృష్ణయ్య, కె.ఉమామహేశ్వరరావు, దయా రమాదేవి, భాస్కరయ్య, తదితరులు ఉంటారు. సోమవారం కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రారంభమయ్యే బస్సు యాత్ర నవంబర్ 9న గుంటూరు జిల్లా తాడేపల్లి వరకూ సాగనుంది. 13 జిల్లాలో బస్సు యాత్ర సాగనుంది. కర్నూలు, నంద్యాల, కడప, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో బస్సు యాత్ర సాగుతుంది. పలు ప్రాంతాల్లో బహిరంగ సభలను నిర్వహించనున్నారు. బస్సు యాత్ర జయప్రదం కోసం ఇప్పటికే సిపిఎం నాయకులు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, నాయకులు పిలుపునిచ్చారు.

బస్సు యాత్ర సాగనుందిలా...

30.10.23	ఆదోనిలో ప్రారంభం
	ఆలూరు
	పత్తికొండ
	కోడుమూరు
	కర్నూలు
31.10.23	నందికొట్కూరు
	ఆత్మకూరు
	నంద్యాల
	కడప జిల్లాలోకి ప్రవేశం

మెనూ అమలు తప్పనిసరి

- వంద శాతం హాజరుకు కృషి
- వసతి గృహాల పర్యవేక్షణపై డివిజన్ స్థాయి కమిటీలు
- సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మీదేవి

సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ తప్పనిసరిగా అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కె రంగలక్ష్మిదేవి అన్నారు. ఆ శాఖలో అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల వస తుల సంబంధించిన వివిధ అంశాలను ప్రజాశక్తి ముఖాముఖిలో ఆమె వివరించారు...

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా?

జెడి : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సమతుల పౌష్టిక ఆహారాన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెనూగా అమలు చేస్తోంది. గతంతో పోల్చితే ప్రస్తుతం విద్యార్థుల మెనూ చాలా మెరుగ్గా అమలవుతోంది. విద్యార్థులకు ఆకుకూరలు కూరగాయలు పండ్లు, గుడ్లు, చికెన్ వంటి పౌష్టికాహారాలను అందిస్తున్నాం.

జిల్లాలో బాల బాలికలకు ఎన్ని వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయి?

జెడి : జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో 8 కళాశాల వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో 12 12 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో నాలుగు బాలురు, నాలుగు బాలికల వసతి గృహాలు ఉన్నాయి. ప్రీ మెట్రిక్ వసతి గృహాలలో 5249 మంది విద్యార్థులు విద్యనుభ్యసిస్తున్నారు. ఇందులో 18 బాలుర వసతి గృహాల్లో 2906 మంది బాలురు, 12 బాలికల వసతి గృహాల్లో 2343 మంది బాలికలు ఉన్నారు.

ఎన్ని వసతి గృహాలు ప్రభుత్వ, ప్రైవేటు భవనాలలో నిర్వహిస్తున్నారు?

జెడి : మొత్తం వసతి గృహాల్లో 29 సాంఘిక సంక్షేమ ప్రీ మెట్రిక్ వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్నారు. కేవలం ఒకటి మాత్రమే ప్రయివేట్ భవనంలో నిర్వహిస్తున్నాం.

నాడు నేడు పనుల కింద ఏవైనా ప్రతిపాదనలు పంపారా?

జెడి : నాడు నేడు పథకంలో భాగంగా జిల్లాలో 28 సాంఘిక సంక్షేమ ప్రీ మెట్రిక్ వసతి గృహాలను, నాలుగు పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులను ప్రారంభిస్తాం.

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కింద జిల్లాలో విద్యార్థులకు ఎంత మొత్తంలో లబ్ధి చేకూరింది?

జెడి : ఈ ఏడాది ఏప్రిల్ లో 37,918 మందికి గాను రూ.36.57 కోట్లు జగనన్న వసతి దీవెన కింద మంజూరయ్యాయి. జగనన్న విద్యా దీవెన కు సంబంధించి జనవరి నుంచి మార్చి వరకు 39,312 మంది విద్యార్థులకు గాను 24.38 కోట్లు మంజూరయ్యాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 30,636 మందికి గాను 23.82 కోట్లు మంజూరయ్యాయి. జూలై నుంచి సెప్టెంబర్ వరకు 38,597 మందికి గాను 25.03 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

జగనన్న విదేశీ విద్య దీవెన అమలు ఎలా సాగుతోంది?

జెడి : పేద విద్యార్థులకు విదేశాల్లో చదువుకు నేందుకు అవకాశాన్ని కల్పిస్తూ ప్రపంచంలోని అత్యుత్తమ వరుసలోని 200 విదేశీ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలలో పీజీ, పీహెచ్డీ, ఎంబీబీఎస్ అభ్యసించాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద 2022 - 23 విద్యా సంవత్సరంలో ఒక్కో విద్యార్థికి రూ.600400తో పాటు అదనంగా విమాన రవాణా ఛార్జీల కోసం రూ.65,920 చెల్లిస్తున్నాము.

షెడ్యూలు కులాల వారికి ఉచిత విద్యుత్తు పథకం కింద ఏ మేరకు లబ్ధి చేకూరింది?

జెడి : షెడ్యూల్ కులాల వారికి 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తుంది. ఈ పథకం కింద 2023 - 24 సంవత్సరానికి గాను రూ.8.18 కోట్లు ఖజానా శాఖకు బిల్లుల చెల్లింపు కోసం జమ చేశాం. ఈ పథకం ద్వారా 71,062 మంది ఎస్సీలకు లబ్ధి చేకూరింది.

వసతి గృహాల నిర్వహణ మెరుగుపరిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జెడి : వసతి గృహాల నిర్వహణ మెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్ర స్థాయిలో వసతి గృహాలను ఎఎస్‌డబ్ల్యూఒల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యక్షంగా నేను విద్యార్థులను కలిసి అక్కడ విద్యార్థులకందే వసతులు సౌకర్యాలను గురించి ఆరా తీస్తున్నాను. హాజరు గురించి అడిగి తెలుసుకుంటున్నాను. ఇప్పటికే ఆయా వసతి గృహాల్లో లోటుపాట్లను గుర్తించేందుకు వెల్ఫేర్ సెక్రటరీలు, మహిళా పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను వినియోగిస్తున్నాం. ఆపై డివిజన్ స్థాయి ఆర్‌డిఒ స్థాయి అధికారుల పర్యవేక్షణ కమిటీలను కూడా ఏర్పాటు చేస్తున్నాం. ఏడాది విద్యార్థులకు మంచి వసతి సౌకర్యాలతో పాటు వంద హాజరును సాధించడంతో పాటు పాటు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే లక్ష్యంగా కృషి చేస్తున్నాం.

సిఎం గ్రీవెన్స్‌కు పరిష్కారం ఎక్కడ

- సాయం కొంతమందికేనా? - ఎమ్మిగనూరులో 45 మంది మందికి పైగా బాధితుల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకుంటే తమ సమస్య పరిష్కారం అవుతాయని బాధితులు మొరపెట్టుకున్నారు. అనేకమంది బాధితులు ముఖ్యమంత్రిని నేరుగా కలిసి వినతి పత్రాలు అందజేసుకొని తమ సమస్యలను విన్నవించుకుంటారు. ఈ సమస్యలు పరిష్కారం అవుతాయో లేదో పక్కన పెడితే అధికారులు మాత్రం కేవలం కొంతమందికే సాయం చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఈనెల 19న కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరులో జగనన్న చేదోడు ఆర్థిక సాయం విడుదల కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న చేదోడు కార్యక్రమం ముగించుకొని తిరుగు ప్రయాణంలో హెలి ప్యాడ్ ప్రాంగణం వద్ద ముఖ్యమంత్రికి అనేకమంది తమ వ్యక్తిగత సమస్యలను విన్నవించుకున్నారు. అనేకమంది బాధితులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలని ఎక్కువమంది బాధితులు విన్నవించుకున్నారు. కర్నూలు నగరంలోని షరీన్‌నగర్‌కు చెందిన జి.సాయికుమార్ అనే బాధితుడు నేరుగా ముఖ్యమంత్రి నిర్వహించిన గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్నారు. సాయికుమార్ భార్య పల్లవికి బ్లడ్ క్యాన్సర్ బారిన పడింది. హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో బాధితుడు తన భార్యకు వైద్యం అందించేందుకు దాదాపుగా రూ.11 లక్షల పైగానే డబ్బులు ఖర్చు చేశారు. అతనికి సంబంధించిన ఇల్లు ఇతర ఆస్తులని తనకా పెట్టి అప్పులు చేసి తన భార్యకు వైద్యం అందించారు. ఇప్పటికి కూడా వైద్యం అందించేందుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని విన్నవించుకున్నాడు. బాధితుడు భార్యకు వైద్యం అందించేందుకు అండగా ఉండాలని సిఎంకు మొరపెట్టుకున్నారు. అతనికి మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ఆర్థిక సాయం అందిన పరిస్థితి లేదు. అటు అధికారుల నుండి కూడా ఎలాంటి భరోసా కల్పించలేదు. కేవలం కొద్ది మందికి మాత్రమే ఆర్థిక సాయం చేసి జిల్లా అధికార యంత్రాంగం చేతులు దులుపుకున్నారు. ఇలాంటి బాధితులు అటు అధికారుల ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన మాత్రం నామ మాత్రమే. నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎలాంటి భరోసా కలగలేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ సృజన సిఎం నిర్వహించిన గ్రీవెన్స్‌లో పాల్గొన్న బాధితులతో సమావేశం నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని కంటి తుడుపుగా జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు. సాయికుమార్ లాంటి బాధితులకు మాత్రం కలెక్టర్ కార్యాలయం , ఎమ్మెల్యే కార్యా లయం చుట్టూ తిరుగుతున్న న్యాయం మాత్రం జరగడం లేదు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన సమస్యల పరిష్కరించి తగు న్యాయం చేయాలని బాధితులు మొరపెట్టుకుంటున్నారు.

'చెకుముకి' సైన్స్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్‌లో నిర్వహించే చెకుముకి టాలెంట్‌టెస్ట్ సైన్స్ సంబరాల వాల్‌పోస్టరును ఆదివారం ఆవిష్కరించారు. నగరంలోని స్థానిక బిఇడి కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధీర్ రాజు, ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ పాల్గొని మాట్లాడారు. చెకుముకి సైన్స్ సంబరాలు నవంబర్ 10న ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. ఆదివారం సిల్వర్ జూబ్లీ బిఇడి కళాశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక సంబరాల పోస్టర్ ఆవిష్కరించారు. చెకుముకి పరీక్షలో 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. తద్వారా విద్యార్థులందు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందుతాయని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బడే సాహెబ్ మాట్లాడుతూ పట్టణం లోను, ఆదోని ఎమ్మిగనూరు ప్రాంతాలలో చెకుముకి సంబరాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 10న పాఠశాల స్థాయిలో, నవంబర్ 30న మండల స్థాయిలో డిసెంబర్ 17న జిల్లాస్థాయిలో వచ్చే ఏడాది జనవరి 27, 28వ తారీకులలో రాష్ట్రస్థాయి సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షలలో విద్యార్థులు విరివిగా పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి హేమంత్ కుమార్, యుటిఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ యెహోషువ ప్రముఖ మెజీషియన్, సైన్స్ కోఆర్డినేటర్ విజయకుమార్ , ఆజాద్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

భార్యాభర్తల ఆత్మహత్య

ప్రజాశక్తి - హోళగుంద

భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన హోళగుంద పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మండల పరిధిలోని బొమ్మ గుండనహళ్లి గ్రామానికి చెందిన ఈరు మల్లమ్మ కుమార్తె రేణుకమ్మ (20)ను హాలహర్వి మండలం గుల్యం గ్రామానికి చెందిన రాజు (27)తో రెండేళ్ల క్రితం వివాహం చేశారు. రేణుకమ్మ దసరా పండుగకు పుట్టినిల్లు బిజీహళ్లి గ్రామానికి వచ్చారు. శనివారం అర్ధరాత్రి ఏం జరిగిందో తెలియదు. ఆదివారం నాడు రేణుకమ్మ మిగతాజీవిగా పడి ఉండగా రాజు ఉరివేసుకొని చని పోయి ఉన్నారు. చుట్టు పక్కల వాళ్ళు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రీనివాసులు సంఘటన స్థలానికి సందర్శించారు. రేణుకమ్మ తల్లి ఈరమల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసును చేస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియలేదు.

మృతిచెందిన రేణుకమ్మ, రాజు

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేశాం - ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ పరిధిలోని, 44వ వార్డు 114వ సచివాలయం సీతారాం నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వీధిలో ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పాలన గురించి ప్రజలకు వివరించారు. జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలపై వెంటనే స్పందిస్తూ అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. వార్డులో నివాసం ఉన్న మాజీ ఎమ్మెల్యే గఫూర్ ని కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 44వ వార్డ్ కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, గోశాల చైర్మన్ అది మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు కర్ణాకర్ రెడ్డి, రైల్వే ప్రసాద్, మెర్రి, జ్ఞానానందం, భాను, స్వాతి, ఖాజా, రాముయాదవ్, జంగిల్లమ్మ, మధుసూదన్ రెడ్డి, సవారి, శివ మోహన్ రెడ్డి, శివ రెడ్డి, లక్ష్మీపతి, కృష్ణరెడ్డి, నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, ఆర్‌పిలు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-మద్దికేర

యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా తమ నైపుణ్యతను చూపిస్తూ ముందుకు సాగాలని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు సూచించారు. మద్దికేర అంబేద్కర్ గ్రౌండ్లో జరిగిన 18వ ఎంపిఎల్ గవర్నమెంట్‌లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండల స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదుగుతూ అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలు మంచి భవిష్యత్తును చూపిస్తుందని అన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ మా తరఫున మంచి సహాయ సహకారాలు ప్రోత్సాహకాలు, సేవలు అందిస్తామన్నారు.గెలుపొందిన అజయ్ జట్టుకు మొదటి బహుమతి అందజేశారు. ఎపిఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పారా రాఘవేంద్ర, విఠోబా, జిసి రామాంజనేయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరిని విజయవంతం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-విలేకరులు

అసమానతలు లేని అభివృద్ధి కోసం, పాలకుల మోసాలను తెలుపుతూ ప్రజలను చైతన్య పరిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే ప్రజారక్షణభేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆదివారం ప్రదర్శనలు, పాదయాత్రలు, కరపత్రాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.

పత్తికొండ ప్రచారంలో మాట్లాడుతున్న జి.రామకృష్ణ

పత్తికొండ : నేడు పత్తికొండలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర జరగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. పత్తికొండ పుచ్చకాయల మాడ హోసూరు గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి ,కమిటీ సభ్యులు గంగన్న, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ రైతులను కలిసి ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర కరపత్రాలను పంపిణీ చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు అమలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెనుక బడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వకుండా మోసపూరిత హామీలు ఇస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా కార్మికులు, కర్షకులు హమాలీలు ఉపాధి కూలీలు రైతులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని, పాత బస్టాండ్ సర్కిల్లో, సిపిఎం చేపట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు, షేక్ మొహమ్మద్ షరీఫ్ , సీనియర్ నాయకులు డి పార్వతయ్య ప్రజలను కోరారు. 11వ వార్డు ఎర్రబురుజు, మాలగిరి, లక్ష్మణ్ దాస్ వీధి, సుబేదారి వీధి ,మించిన్ బజార్ ,నెహ్రూ నగర్ రోడ్, పాత బస్టాండ్‌లలో ప్రచారం నిర్వహించారు.

జోహరాపురం ఇందిరమ్మ కాలనీలో: సిపిఎం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేద్దాం. రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఎం నిర్వహించే ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ఈనెల 30న కర్నూలు పాత బస్టాండ్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు తిరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఓల్డ్ సిటీ కమిటీ సభ్యులు మహమూద్ అధ్యక్షతన జోహరాపురం ఇందిరమ్మ కాలనీలో ప్రచార యాత్ర నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మారెళ్ల విజయ రామాంజనేయులు మాట్లాడారు.

కర్నూలు కార్పొరేషన్: కర్నూలు జిల్లా ఆదోని నుంచి ప్రారంభమవుతున్న ప్రజారక్షణ బస్సు యాత్రలో, సాయంత్రం పాతబస్టాండులో నిర్వహించే బహిరంగ సబలో జిల్లాలోని ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులు ఆటో, లారీ ,మినీ వెహికల్, లైట్ మోటర్ వెహికల్ డ్రైవర్ల అందరూ పాల్గొని .జయప్రదం చేయాలని ఎపి ఆటో అండ్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.తిమ్మప్ప, కె.ప్రభాకర్, ఆటో ట్రాన్స్‌పోర్టు కార్మికులను కోరారు.

కర్నూలు హాస్పిటల్ : ఈనెల 30న నిర్వహించే ప్రజారక్షణ భేరి బహిరగసభను విజయవంతం చేయాలని కోరుతూ కర్నూలు 19, 20 వార్డులలో సిపిఎం వార్డ్ కమిటీ ఆధ్వర్యంలో అరుంధతి నగర్, బిటిఆర్.నగర్ కాలనీలలో ప్రజా రక్షణ భేరీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ నినాదాలు చేస్తూ ప్రజలపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా చైతన్యం చేస్తూ పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలని కోరుతూ ప్రచార యాత్ర కొనసాగింది. నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. నరసింహులు, కె. సుధాకరప్ప , వార్డు కార్యదర్శి బి.రాధాకృష్ణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు పెద్దబాబు మాట్లాడారు.

కర్నూలు కార్పొరేషన్ : సిపిఎం నిర్వహించే ప్రజారక్షణభేరి బస్సుయాత్రను యువతీ యువకులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఆదోని ప్రారంభమవుతుందని, కర్నూలు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం జరిగే సభలలో పాల్గొనాలన్నారు.

ఓల్డ్‌సిటీలో అబ్దుల్‌దేశాయ్, బెళగల్‌లో జె.మోహన్ ప్రచారం

బిటిఆర్ నగర్ ప్రచార జాతాలో మాట్లాడుతున్న నర్సిములు

ఓల్డ్ సిటీ ప్రచార జాతాలో మాట్లాడుతున్న షరీఫ్

కళ్ళకు గంతలతో టిడిపి నిరసన

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : టిడిపి అధినేత నారా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆయనకు మద్దతుగా ఆదివారం మాధవి నగర్ గౌరు స్వగృహం వద్ద సాయంత్రం 7:00 ల నుండి 7:05 నిముషాలపాటు నిజం గెలవాలి-ప్రభుత్వ కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమంలో భాగంగా టిడిపి పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత్ర, నందికొట్కూరు కోఆర్డినేటర్ గౌరు వెంకటరెడ్డి, నాయకులు కళ్ళకుగంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, బిసి నేత కాసాని మహేశ్ గౌడ్, జిల్లా కార్యదర్శి కేతురుమధు, కాకరవాడ చిన్న వెంకట స్వామి, మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న గౌరు దంపతులు, నాయకులు

మాట్లాడుతున్న మాజీ ఎంపి టిజి.వెంకటేష్

'జి.పుల్లయ్య'లో అథ్లెటిక్ సెలెక్షన్స్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో అథ్లెటిక్స్ మీట్ సెలక్షన్స్ ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ జివిఎం. మోహన్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపి టిజి. వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. అథ్లెటిక్స్‌లో పాల్గొనడం వల్ల మన భారతదేశానికి పేరు ప్రత్యేకతలు తీసుకురావచ్చన్నారు. ఒలంపిక్స్‌లో మొన్న జరిగిన పోటీలలో భారత్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించిందన్నారు. యు వతకు ఇలాంటి ప్రోత్సాహాన్ని అందిస్తే అథ్లెటిక్స్‌లో మరింత నైపుణ్యాన్ని ప్రదర్శించి పేరు ప్రత్యేకతలు సంపాదించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థు లను పోటీదారులను పోటీలను నిర్వహించే అథ్లెటిక్స్ కర్నూలు అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మాస్టర్‌అథ్లెటిక్ అసోసియేషన్ మెంబర్స్,విద్యార్థులు పోటీదారులు పాల్గొన్నారు.

ఒకటి నుంచి డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న నగేష్

నవంబర్ 1,2,3 తేదీలలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం జిల్లావ్యాప్తంగా యువతి ,యువకు లందరూ జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్ లు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర ,నగేష్, జిల్లా నాయకులు శిరీష తెలిపారు. ఆదివారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1980వ సంవత్సరం పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా నగరంలో అందరికీ విద్యా ఉపాధి కావాలంటూ ఏర్పాటైన డివైఎఫ్ఐ నేడు దేశంలోనే 2.10 కోట్ల సభ్యత్వంతో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందని తెలిపారు. యువతకు ఉపాధి కావాలంటూ అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన సంఘం డివైఎఫ్ఐ అన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ ఖలిస్తాను ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరులైన ఘనమైన చరిత్ర కలిగిన సంఘం డివైఎఫ్ఐ దని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, బిస్మిల్ ప్రసాద్ లాంటి గొప్ప త్యాగధనులు ప్రముఖుల వారసత్వాన్ని దేశభక్తిని యువతలో పెంపొందించడం కోసం వారి జయంతి వర్ధంతుల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు ఉచిత ట్యూషన్ పాయింట్లు కరాటే శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నామన్నారు. డివైఎఫ్ఐ న్యూ సిటీ కార్యదర్శి ఎస్ హుస్సేన్ బాష, నగర్ ఉపాధ్యక్షులు విజయ్, కిరణ్, సందీప్‌లు పాల్గొన్నారు

తుంగభద్ర దిగువ కాలువపై టెన్షన్ టెన్షన్..

- అప్రకటిత వారపు బంద్‌తో రైతుల ఆందోళన

ప్రజాశక్తి - కౌతాళం

తుంగభద్ర దిగువ కాల్వపై ఆదివారం టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆంధ్ర సరిహద్దు నుండి 74, 75, 75 బి, కౌతాళం మేజర్, మాధవరం మేజర్ డిస్ట్రిబ్యూటర్లను అధికారులు నీటి సరఫరాను నిలిపివేసి షట్టర్లను దింపడంతో ఆయకట్టు రైతులు 75 బి, కౌతాళం మేజర్, తుంగభద్ర దిగువ కాలువపై తరలివచ్చి ఆందోళనకు దిగారు. తుంగభద్ర దిగువ కాలువ 250 కిలోమీటర్ల వద్ద ఆంధ్ర సరిహద్దులో 650 క్యూసెక్కుల నీరు ప్రవాహం ఉండాల్సి ఉంది. అయితే 400 క్యూసెక్కులు నుంచి కిందికి రాకపోవడంతో సాగునీటి సమస్య తీవ్రమైంది. ఆయకట్టు పొలాలకు సాగునీరు అందడంలేదని రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా వారపు బంద్ ప్రకటించడం రైతులు ఆందోళనకు గురయ్యారు. వైసిపి మండల నాయకులు ఏకం రెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జిస్వామి, కౌతాళం సర్పంచి పాల్ దినకరణ్, మాజీ సర్పంచి అవతారం, తదితరుల ఆధ్వర్యంలో 200 మంది రైతులు కాలువపై బైఠాయించారు. అధికారులు ఇలాంటి నిర్ణయాలతో కౌతాళం మండల రైతులు పంటలు ఎండిపోయి నష్టపోతారని వారు అధికారులకు వివరించారు. ఎల్ఎల్‌సిడి మహమ్మద్ సైఫుల్ల వాహనాన్ని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. దిగువ ఉన్న రైతులకు సాగునీరు తాగునీరు కోసం వారపు బంద్ ప్రకటించి నీటిని సరఫరా చేయాలని అధికారులు ఆదేశించడంతో కౌతాళం మండలం పరిధిలోని డిస్ట్రిబ్యూటర్లను నీటి సరఫరా నిలిపివే యడం జరిగిందని అధికారులు రైతులకు చెప్పారు. రైతులు నష్టపోతారని రైతులకు నీటి సరఫరా చేయాలని టిడిపి నాయకులు చెన్న బసప్ప, వెంకటపతి రాజు కోరారు. రైతుల ఆందోళన ఉధృతం కావడంతో ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా డిఈ మహమ్మద్ సైఫుల్ల రైతులందరూ సహకరించాలని సోమవారం సాయంత్రం నుండి మళ్లీ నీటి సరఫరా చేస్తామని ఎల్ఎల్సి అధికారులు నాయకులకు, రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

తుంగభద్ర దిగువ కాలపై ఆందోళన చేస్తున్న రైతులు

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణ టిజిఎల్ కాలనీ, మైనార్టీ కాలనీ రస్తా ఖబరస్తాన్ వద్ద క్రికెట్ బెట్టింగ్ ముఠాపై దాడులు నిర్వహించి పట్టణానికి చెందిన బోయ ప్రకాష్, మహేష్, బోయ నరసప్ప, నరసింహులు, చిరంజీవి, ఈశ్వర్‌లను అదుపులో తీసుకున్నట్లు డియస్పీ శివనారాయణ తెలిపారు. ఆదివారం ఆదోని 1వ పోలీస్ స్టేషన్‌లో నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టారు. రూ.1.89 లక్షల నగదు, 6 సెల్ ఫోన్లు, 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. దాడుల్లో సీఐ విక్రమ సింహ, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ

స్మశానవాటికలో బోరు

ప్రజాశక్తి -పెద్దకడబూరు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు చిన్నతుంబలం గ్రామ ముస్లిం స్మశానవాటికలో ఆదివారం నూతన బోరు వేయించడం జరిగిందని వైస్ ఎంపీపీ ముత్తమ్మ, మాజీ ఎంపీటీసీ కేపీ.ఎల్లప్పు ముస్లిం పెద్దలు, గ్రామస్తులు తెలిపారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,మదిరి.రాముడు,హై స్కూల్ చైర్మన్ బొడ్డన్న, బ్రహ్మయ్య, మల్లయ్యకే వీరేష్, కే.గంగాధర్, కే.రమేష్, నరసింహ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో బోరు వేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయ సమస్యలపై స్పందించాలి

మాట్లాడుతున్న నేతలు

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, ఆదోని శాఖ ఆర్థిక కార్యదర్శి కోటన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఆదోనిలోని కార్యాలయంలో ఆదోని శాఖ ప్రధాన కార్యదర్శి జంగం బస వరాజు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యద ర్శుల సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపల్ విద్యా వ్యవస్థలో మెరుగైన ఫలితాల కోసం పరిపాలన పర్యవేక్షణ నిమిత్తం విద్యా శాఖ అజమాయిషీలోకి తీసుకుని రావాలని ప్రతిపాదనలపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇరవై నెలలుగా పుర పాలక విద్యా వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి గురికావడం జరుగుతుం దన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, సర్వీస్ రూల్స్, జిపిఎఫ్, అర్బన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులు, పండిత పోస్టుల అప్ గ్రేడేషన్, తదితర సమస్యల పరిష్కారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులు కూడా ఉద్యమ బాట పెడితే కానీ సమస్యలు పరిష్కారం కావా? అని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు దస్తగిరి, నూర్‌ఉల్ హక్, ఆనంద్,ప్రతాప్ రెడ్డి, మద్దయ్య, మహేష్, సుధాకర్ పాల్గొన్నారు.

పారని సాగునీరు...

- మిర్చి రైతు కంట కన్నీరు... - ట్యాంకర్లతో తడులు అందిస్తున్న రైతులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పచ్చటి పైర్లతో కళకళలాడాల్సిన పొలాలు నిర్జీవంగా కనిపిస్తున్నాయి. ఖరీఫ్, రబీలో చినుకులు కరువై జిల్లాను కరువు ఛాయలు అలుముకున్నాయి. ఎక్కడ చూసినా బీడు భూములు కనిపిస్తున్నాయి. చిరు జల్లులకు విత్తనం వేసిన చోట మొండిగా మొలకలు వచ్చినా ఎండ తీవ్రతకు మాడిపోయాయి.

జిల్లాల్లో మిరప, వరి, పత్తి, కంది పంటలను ప్రధానంగా సాగు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో మిర్చి రైతులకు కష్టాలే మిగిలాయి. ఎండుతున్న మిర్చి పంటను కాపాడేందుకు రైతులు ట్యాంకర్లతో రక్షక తడులు అందిస్తున్నారు. నీటి కోసం రైతుల నుంచి ఆర్డర్లు వస్తుండడంతో ట్యాంకర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. వర్షాభావ పరిస్థితులు రైతులకు కష్టాలు తెచ్చిపెట్టాయి. రూ.లక్షల పెట్టుబడులు పెట్టినా పంట కళ్లముందే ఎండిపోతుంటే, చూస్తుండలేక తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎండుతున్న మిర్చి పంటను కాపాడేందుకు రైతులు ట్యాంకర్లతో రక్షక తడులు అందిస్తున్నారు. అదనంగా ఖర్చవుతున్నా రైతులు పట్టు వదలకుండా శ్రమిస్తున్నారు. పెట్టుబడుల కోసం ఎక్కువగా ఖర్చు చేయాల్సి ఉన్నా మిర్చికి మంచి ధర ఉందనే ఉద్దేశంతో రైతులు ఎక్కువ మంది పంట సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. అనూహ్యంగా ఈసారి జిల్లాలో నీటి ఎద్దడి నెలకొంది. మిర్చి పంటపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. కాలువలకు నీరు రాకపోవడంతో రైతులు బోర్లపై ఆధారపడ్డారు. అవీ లేని రైతుల పరిస్థితి అగమ్యగో చరంగా మారింది. నీరు లేక మొక్కలు వడలిపోతున్నాయి. ఎలాగోలా పంటను కాపాడాలనే ప్రయత్నాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి పంటకు అందిస్తున్నారు. రక్షక తడుల ద్వారా పంటను బతికించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మిర్చి పంటకు పెట్టుబడులు కూడా ఎక్కువ అవుతాయి. విత్తనాలు, పురుగు మందులతో పాటు కూలీల ఖర్చు అధికంగా ఉంటుంది. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. ఇప్పుడు సాగు నీటి వ్యయం అందుకు తోడవడంతో మిర్చి రైతులకు పెట్టుబడులు అమాంతం పెరిగాయి.

ఒక్కసారికి రూ.25 నుంచి 30 వేలు ఖర్చు

ఒకవైపు ఎండిపోతున్న మిర్చి పంటను కాపాడుకోవడానికి రైతులు ఎకరాకు రూ.25 నుంచి 30 వేల వరకూ వెచ్చించి నీటిని ట్యాంకర్ల ద్వారా పెట్టుకుంటున్నారు. పంట చేతికి రావడం కష్టమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బొబ్బర తెగులు, తామర పురుగు ఉధృతి రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. బొబ్బర తెగులు సోకిన మొక్క ఎదుగుదల లోపించడంతో పాటు వేగంగా ఒక మొక్క నుంచి మరో మొక్కకు వ్యాపిస్తోంది. ఈ తెగులు సోకిన మొక్కలను గుర్తిస్తే వెంటనే పీకేసి తగులబెట్టాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

విద్యుత్ కోతలు

లోవోల్టేజీ సమస్యతో పాటు విద్యుత్ కోతలు రైతులను వేధిస్తున్నాయి. వ్యవసాయానికి పగలు, రాత్రి కలిపి రోజుకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి. విద్యుత్ కోతలు ఎక్కువ అయ్యాయని రైతులు వాపోతున్నారు. ఒక్కో రోజు గంట, రెండు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారని, పంట మొత్తానికి నీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులను అడిగితే ఏవేవో కారణాలు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు.

ట్యాంకర్ ద్వారా తడులు అందిస్తున్న రైతులు

మోటారు, స్టార్టర్ మరమ్మతులకు రూ.8 వేలు ఖర్చు

- వెంకటేష్, రైతు, ఆదోని మండలం

లోవోల్టేజీతో మోటారు నుంచి నీరు సక్రమంగా రాలేదు. 5 ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ, టమోటా పంటలు ఎండిపోతున్నాయి. లోవోల్టేజీ వల్ల ఇటీవలే మోటారు, స్టార్టర్ పెట్టె, కేబుల్ వైరు కాలిపోయాయి. వాటి మరమ్మతుల కోసం రూ.8 వేలు ఖర్చయింది. అధికారులు స్పందించి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలి.

మిరప సాగుకు ఖర్చు అధికం

- చెయ్యన్న, రైతు, హోళగుంద మండలం

వర్షాభావ పరిస్థితుల వల్ల మిరప పంట సాగు చేస్తే అప్పు ఈ ఏడాదే ఖర్చు అధికమైంది. రెండెకరాల భూమి కౌలుకు తీసుకొని మిరప పంట సాగు చేస్తే తెగుళ్ల సోకి చెట్లు ఎండిపోయాయి. మిరప పంట మీద పెట్టుకున్న ఆశ అడియాశ అయింది. మరో పక్క ఎల్ఎల్‌సికి నీరు బంద్ అయితే ఇక అప్పులే మిగిలేది.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- కె.వెంకటేశులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

బోరుబావుల కింద మోటార్ల ద్వారా సాగవుతున్న పొలాలకు 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా సరఫరా చేయాలి. సాగుదారుల్లో 70 శాతం మంది కౌలురైతులే. వీరి కోసం ప్రత్యేక నిధిని కేటాయించి నష్టపరిహారం చెల్లించాలి. లేకుంటే వీరంతా అప్పుల నుంచి బయటపడలేక ఆర్థికంగా చితికిపోతారు. ఆ ఇబ్బందుల నుంచి బయటపడలేక సాగుకు వెనకడుగు వేసే పరిస్థితి వస్తుంది. రైతులను, కౌలురైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం.

బస్సు జాతాను జయప్రదం చేయాలి : సిపిఎం

సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 30న సోమవారం ప్రజా రక్షణ భేరి రాష్ట్ర బస్సుజాతను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశులు కోరారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోనిలో జాతా ప్రారంభం సందర్భంగా పాత బస్టాండ్ (అంబేద్కర్ విగ్రహం దగ్గర) ఉదయం 10 గంటలకు బహిరంగ సభ ఉంటుందని, అక్కడినుండి బస్సు జాత మొదలవుతుందన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మండల కార్యదర్శి లింగన్న, సీనియర్ నాయకుడు మహానంద్ రెడ్డి, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన, గోపాల్ ఉన్నారు.

ఎరుపెక్కిన ఆదోని

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో 30న ఆదోనిలో ప్రారంభం కానున్న ప్రజా రక్షణ భేరి రాష్ట్ర బస్సుజాత కోసం ఆదివారం ఎర్ర జెండాల అలంకరణతో ఆదోని ఎరుపెక్కింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, యువతకు ఉపాధి, జిల్లా అభివృద్ధి కోసం నిధుల సాధనకై కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్ ట్రాన్స్‌పోర్ట్ హమాలి యూనియన్ కార్యదర్శి షేక్షావలి, ఫర్టిలైజర్ హమాలీలు పాల్గొన్నారు.

తోరణాలు కట్టిన నాయకులు

ఉద్యోగ మేళా కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

3న జాబ్ మేళా

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎపి నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నవంబర్ 3న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు ఎమ్మెల్యే సాయి రెడ్డి తన స్వగృహంలో జాబ్ మేళాకు సంబంధించిన కరపత్ర విడుదల చేశారు. ఈస ందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్‌మేళాలో అమర్ రాజా బ్యాటరీస్, నవభారత్ ఫర్టిలైజర్స్, ఇన్నువమెంట్స్, బయో ఎంటర్ ప్రైజెస్, శ్రీరామ్ చిట్స్, ఆస్ట్రో స్టీల్స్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పిజి, ఐటిఐ, డిప్లొమా, ఎంబిఎ,బి.టెక్ చదివిన నిరుద్యోగ అభ్యర్థులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు skilluniverse. apss-dc.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కొరకు 8309283980, 9177413642, 9703993995లి నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ శాసన మండ లి సభ్యులు, జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగ నూరు నియోజకవర్గంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 10 లక్షల 70 వేల చెక్కులను నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు లబ్ధిదారులకు అందజేశారు. రవుఫ్ (పెద్దనేలటూరు) రూ.7,00,00 0, వీరేష్ (ద్రైవందిన్నె) రూ.2,00,000, కెఆర్. వాసుదేవా రెడ్డి (కడివెళ) రూ.1,10,000, లలితమ్మ (ఎమ్మిగనూరు) రూ. 60,000 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నట్లు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో చెక్కులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి

వైసిపిది నియంత పాలన

- 'కళ్లు తెరిపిద్దాం'లో టిడిపి శ్రేణులు

ఆదోని : ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - ఆదోని

సీఎం జగన్ నియంత పాలన వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు అన్నారు. ఆదివారం రాత్రి ఆదోనిలో అంబేద్కర్ విగ్రహం వద్ద 'నిజం గెలవాలి - కళ్లు తెరిపి ద్దాం' కార్యక్రమంలో భాగంగా కళ్ళకు నల్ల గుడ్డలతో గంతలు కట్టుకొని ప్లే కార్డులు ప్రదర్శిస్తూ టిడిపి నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబును వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మప్ప, వెంకటేష్, బసాపురం రామస్వామి, రంగస్వామి నాయుడు, రామకృష్ణ, వీరేష్, జెబి రంగన్న, ఏసు, మల్లికార్జున, అంజి ఉన్నారు. **ఎమ్మిగనూరు :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. 'కళ్ల తెరిపిద్దాం' కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని తన స్వగృహంలో కళ్లకు నల్ల గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **మంత్రాలయం:** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా వైసిపి ప్రభుత్వం కళ్లు తెరవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చంద్రబాబును ఇబ్బందులకు గురి చేస్తున్నా టిడిపిపై ప్రజల్లో ఉన్న ఆదరణను అభిమానాన్ని మార్చలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ ఎల్లారెడ్డి నాయకులు మల్లికార్జున రెడ్డి, అశోక్ రెడ్డి, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ విజయరామి రెడ్డి, బిసి సెల్ జనరల్ సెక్రటరీ వట్టేప్ప గారి నరసింహ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యోబు, నాయకులు కలుదేవకుంట భీమ, హండే, హనుమంతు, వనికె నాగరాజు, గణేకంటి రఘు, ఐ టిడిపి సల్మాన్ రాజు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి టిడిపి నాయకులు

వాహనదారులకు అంతరాయం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రధాన రహదారులపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతూ అలాగే ఫుట్‌పాత్‌లను ఆక్రమి ంచుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ రాకపో కలకు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని గోనెగండ్ల ఎస్సై తిమ్మారెడ్డి హెచ్చరించారు. గోనెగండ్లలో ఆదివారం సాయంత్రం ఎస్సై తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో స్థానిక పాత బస్టాండ్ నుంచి గంజిహల్లి రోడ్డు వరకు వ్యాపారం నిర్వహించుకునే షాపుల యజ మానులకు, ఫుట్‌పాత్ హోటల్ యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారిపై వ్యాపారాలు నిర్వహించుకునే వారు రాకపోకలకు ఇబంది లేకుండా చూసుకోవాలని, రోడ్లపై అడ్డదిడ్డంగా మోటార్ సైకిళ్ళు, ఆటోలు, వాహనాలను నిలిపి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. హోటల్లు పానీపూరీ బండ్లు, కూల్‌డ్రింక్ స్వీట్ షాప్‌ల యజమా నులు తమ షాపుల ముందు వాహనాలను అస్తవ్యంగా నిలపకుండా చూసుకోవాలన్నారు. అలాగే రోడ్లపై చెత్తాచెదారం మురుగునీరును పారబోసి పాఠశాలలో గ్రామస్తులకు ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

వ్యాపారస్తులకు సూచనలు చేస్తున్న ఎస్ఐ

వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఆదోని

వస్తూ సామాగ్రి క్రయవిక్రయాలలో మోస పోకుండా వినియోగదారు లకు అవగాహన కల్పించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిస్టిక్ విజిలెన్స్ కమిటీ సభ్యు డు, వినియో గదారుల మండలి అధ్యక్షుడు ఈషాబాషా తెలిపారు. ఆదివారం ఆదోనిలోని వినియోగదారుల మండలి మాజీ అధ్యక్షులు టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అప్సర్ బాషను కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఈషాబాష మాట్లాడారు. ఆదోని డివిజన్ వినియోగదారుల రక్షణ మండలి మాజీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్సర్ బాషాను మర్యాదపూర్వకంగా కలసి వస్తు సామాగ్రి క్రయవిక్రయాలలో పాటించాల్సిన నియమ నిబంధనల గురించి చర్చించామన్నారు. అఫ్సర్ బాషా క్రియాశీలక రాజకీయాల్లోకి వెళ్లడంతో పూర్తి స్థాయిలో తాను మండలి బాధ్యతలు స్వీకరించానని ఈసా బాష తెలిపారు. వినియోగదా రులకు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం వినియోగదారుల రక్షణ మండలి కోటలో తనకు విజిలెన్స్ కమిటీలో స్థానం కల్పించిందన్నారు. అంతకు ముందు ఈషాబాషను పూలమాల శాలువాతో సత్కారం చేశారు.

మాజీ అధ్యక్షుని కలిసిన ఈషా బాషా

చింతకుంటకు ఫీడర్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని చింతకుంట గ్రామంలో సబ్ స్టేషన్ ఉన్న విద్యుత్ కోతలు తప్పడం లేదని చింతకుంట గ్రామానికి ప్రత్యేకంగా ఫీడర్ ఏర్పాటు చేయాలని రైతులు కమలాకర్,ఉమకంతస్వామి,వలి కోరారు. ఈ మేరకు ఆదివారం నాడు మండల విద్యుత్ అధికారి జంబన్నకు వినతి పత్రం సమర్పించారు. చింతకుంట గ్రామంలో సబ్ స్టేషన్ ఉన్న 24 గంటలు ఉండాల్సిన విద్యుత్ కోతలు విధిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతు న్నారు. సబ్ స్టేషన్ ఉన్నచోట్ల 24 గంటలు విద్యుత్ కొనసాగుతోందని, గ్రామంలో ఎందుకు కొనసాగించిడం లేదని రైతులు పేర్కొన్నారు. విద్యుత్ పంట పొలాలకు సక్రమంగా అందించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాముడు,రామప్ప పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందిస్తున్న గ్రామ రైతులు

రక్తదానం చేస్తున్న పూర్వ విద్యార్థులు

అసమానతలు లేని అభివృద్ధి కోసం..

- నేడు, రేపు ఉమ్మడి జిల్లాలో సిపిఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర
- విజయవంతానికి నాయకుల పిలుపు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజా రక్షణ భేరి పేరుతో సిపిఎం చేపట్టిన బస్సు యాత్ర సోమ, మంగళవారాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో సాగనుంది. ఈ బస్సు యాత్ర సందర్భంగా నిర్వహించే సభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు...

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ప్రజా రక్షణ భేరి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాల నుండి బస్సు యాత్రలు నిర్వహించనున్నారు. అందులో రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన బస్సు యాత్ర ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు రోజుల పాటు సాగనుంది. బస్సు యాత్ర సోమవారం ఆదోని పాత బస్టాండ్ నుంచి ప్రారంభం కానుంది. ఉదయం ఆదోనిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం కర్నూలులో బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభల్లో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే ప్రధాన వక్తగా హాజరై మాట్లాడనున్నారు. తొలి రోజు కర్నూలు జిల్లాలో, రెండో రోజు నంద్యాల జిల్లాలో ఈ బస్సు యాత్ర సాగనుంది. తొలి రోజు ఆలూరు, పత్తికొండ, కోడుమూరు మీదుగా కర్నూలు వరకూ బస్సు యాత్ర సాగనుంది. రెండో బస్సు యాత్ర నందికొట్కూరు, ఆత్మకూరు మీదుగా నంద్యాలకు చేరనుంది. ఈ బస్సు యాత్ర ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని, బిజెపితో అంటకాగుతున్న రాష్ట్రంలోని ప్రధాన పార్టీల వైఖరులను ఎండగట్టనున్నారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలనే తపన తప్ప ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి పట్టడం లేదు. ప్రజా సమస్యల వైపు ప్రజల ఆలోచన మళ్లింపజేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం గురించి చెబుతూ రాష్ట్రంలోని పార్టీల వైఖరి గురించి ప్రజలను చైతన్య పరచడమే బస్సు యాత్ర ప్రధాన ఉద్దేశం. ఆదోని నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్ర మొత్తంగా 11 రోజల పాటు సాగనుంది. ఈ బస్సు యాత్రకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ బాధ్యులుగా వ్యవహరించనున్నారు. ఆయనతో పాటు వి.కృష్ణయ్య, కె.ఉమామహేశ్వరరావు, దయా రమాదేవి, భాస్కరయ్య, తదితరులు ఉంటారు. సోమవారం కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రారంభమయ్యే బస్సు యాత్ర నవంబర్ 9న గుంటూరు జిల్లా తాడేపల్లి వరకూ సాగనుంది. 13 జిల్లాలో బస్సు యాత్ర సాగనుంది. కర్నూలు, నంద్యాల, కడప, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో బస్సు యాత్ర సాగుతుంది. పలు ప్రాంతాల్లో బహిరంగ సభలను నిర్వహించనున్నారు. బస్సు యాత్ర జయప్రదం కోసం ఇప్పటికే సిపిఎం నాయకులు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, నాయకులు పిలుపునిచ్చారు.

బస్సు యాత్ర సాగనుందిలా...

30.10.23 ఆదోనిలో ప్రారంభం
ఆలూరు
పత్తికొండ
కోడుమూరు
కర్నూలు

31.10.23 నందికొట్కూరు
ఆత్మకూరు
నంద్యాల
కడప జిల్లాలోకి ప్రవేశం

సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే

- సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ
- ఘనంగా ముగిసిన వజ్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని సిబిఐ మాజీ డైరెక్టర్, పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ వివి.లక్ష్మీనారాయణ అన్నారు. శ్రీశైలం మండలం సుండిపెంటలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న వజ్రోత్సవ వేడుకలు రెండవ రోజు ఆదివారం ఘనంగా ముగిశాయి. ముందుగా సుండిపెంట కాలనీలో బైకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థుల డైమండ్ హౌస్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 129 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వివి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చేసే ప్రతి పని దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. రానున్న రోజులలో డైమండ్ హౌస్‌ను ఒక మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి మనిషి ఆనందంగా ఉండాలనే స్వభావాన్ని కలిగి ఉండాలని, రాజకీయంలో కొత్త మార్పులు తేవాలని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును వదిలిపోతున్నామనే బాధ అందరిలో ఉందని, ఇలాంటి కార్యక్రమాలు మళ్లీ చేసుకునే అవకాశం రావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా ఏర్పాటు చేసే విధంగా ముందుకు సాగాలన్నారు. ప్రత్యేకంగా ఈ రెండు రోజుల్లోనూ వజ్రోత్సవ కార్యక్రమాన్ని లోకల్ కమిటీ కార్యదర్శి వట్టి వెంకటరెడ్డి, మాకబుల్, వారి భుజస్కందాలపై విజయవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం వైస్ చైర్మన్ చంద్ర శేఖర్, కార్యదర్శి అన్నవరం వెంకటేశ్వర్లు, ఓస ప్రత్యేక సభ్యులు కనకదుర్గ, కెఎన్ఎల్.ప్రసాదు, కిషోర్, ఎం.కోటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్గాన్ డొనేషన్, రెడ్‌క్రాస్ యాప్ డౌన్‌లోడ్‌పై అవగాహన

వజ్రోత్సవ వేడుకలకు హాజరైన వారికి మందికి ఆర్గాన్ డొనేషన్, రెడ్ క్రాస్ యాప్‌పై రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాను ఇప్పటికీ 61 సార్లు రక్తదానం చేశానని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. రెడ్‌క్రాస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ వాలంటీర్లు కావాలని, సమాజ హితులుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా రక్తదానం చేశారు. 100 మందికి పైగా అవయవదానానికి అంగీకరిస్తూ సంతకాలు చేశారు. రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు నాగ శేషు, విజయ లక్ష్మి, దమయంతి, సత్తార్, హరీష్, రమేష్, పేర్ల మధు రామ మోహన్, కర్నూల్ బ్లడ్ బ్యాంక్ టీమ్ పాల్గొన్నారు.

నేడు పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేటి నుండి నంద్యాల జిల్లా కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి ఎస్.అబ్దుల్ రహిమాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలెక్షన్ గ్రేడు కార్యదర్శి కల్పనలు తెలిపారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు నిర్వహిస్తారని చెప్పారు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) 2023-24 సీజన్‌లో రైతులు పండించిన పత్తి పంటను క్వింటా పొడువు గింజ రూ. 7,020, పొట్టిగింజ రూ. 6,620 చొప్పన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు నంద్యాల పట్టణంలోని శ్రీ మురారి పవన్ ఆగ్రో టెక్, విజయ మిల్క్ డైరి వెనుక, పొన్నాపురం, మారం లక్ష్మీ నారాయణ కాటన్ ఇండస్ట్రీ, నూనెపల్లి, ఏఎన్‌సి ఆగ్రో మిల్స్, నూనెపల్లి, జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు పత్తిని తెచ్చి అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. రైతులు సిసిఐకి పత్తిని అమ్మకానికి తెచ్చుకునే ముందుగానే ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలు తీసుకొచ్చి రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, టోకెన్ పొందిన తరువాత మాత్రమే ఈ జిన్నింగ్ మిల్లులకు తెచ్చుకోవాలన్నారు.

జీవో 7 ప్రకారం వేతనాలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం దేవస్థానంలో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న హౌస్ కీపింగ్, పారిశుధ్య విభాగం, తోటమాలీ కార్మికులకు జీవో 7 ప్రకారం వేతనాలు చెలించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, శ్రీశైలం మండల కార్యదర్శి మారెన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ దేశం నలుమూలల నుండి శ్రీశైలం వచ్చే భక్తులకు సేవలు అందిస్తూ, శ్రీశైల దేవస్థానం కీర్తి ప్రతిష్టలు పెరగడానికి కృషి చేస్తున్న కార్మికులకు జీవో 7 ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. పెరుగుతున్న ధరలతో ఇచ్చే అతి తక్కువ వేతనాలతో కుటుంబాల పోషణ కష్టంగా మారి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులను వెంటనే ఆదుకోవాలని కోరారు. శ్రీశైలం దేవస్థానంలో టెండర్ విధానం రద్దు చేసి డైరెక్ట్‌గా దేవస్థానం అధికారులే కార్మికులకు వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, స్థానిక శాసనసభ్యులు, శ్రీశైలం పాలకమండలి సభ్యులు దేవస్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పొరుగుసేవ కార్మికులకు కనీస వేతనాల జీవో అమలు ప్రకారం జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

తగ్గిన మొక్కజొన్న దిగుబడి

- ఎకరాకు 5 నుంచి 10 క్వింటాళ్లు మాత్రమే.. - పెట్టుబడులు కూడా రాని వైనం
- అప్పుల ఊబిలో అన్నదాత - ఆదుకోని ప్రభుత్వాలు

మొక్కజొన్నలు ఆరబెట్టుకుంటున్న రైతులు

ప్రజాశక్తి - పగిడ్యాల

వర్షాభావ పరిస్థితులతో మొక్కజొన్న పంట దిగుడి పూర్తిగా తగ్గిపోయింది. సాధారణ పరిస్థితుల్లో ఎకరాకు మొక్కజొన్న 40 క్వింటాళ్ల వరకు వచ్చే దిగుబడి ఈ ఏడాది 5 నుంచి 10 క్వింటాళ్లు కూడా రావడం లేదు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక అన్నదాత అప్పుల్లో కూరుకుపోతున్నాడు. ఆరుగాలం రాత్రనక పగలనక కష్టపడి సాగు చేసిన పంటలు దిగుబడి రాక దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు కొట్టుమిట్టాడు తున్నారు. ప్రకృతి సహకరించకపోయినా, పాలకులు ఆదుకోకపోయినా, వర్షాలు పడక పోయినా నేలతల్లిని నమ్ముకుని పట్టు వీడని విక్రమార్కుడిలా అన్నదాత వ్యవసాయం చేస్తూనే ఉన్నాడు. పాలకులు మాత్రం రైతే రాజు, రైతు లేనిదే దేశం లేదని బహిరంగ సభల్లో ఊదరగొట్టు ఉపన్యాసాలు చేసూ ఆ రైతు వెన్ను విడుస్తున్నారు. దేశ ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రిలు బడా కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తున్నారు తప్ప అందరికీ అన్నం పెట్టే అన్నదాతను ఆదుకోవడంలో ఘోరంగా విఫలం చెందుతున్నారు. పండించిన పంటలు దిగుబడి రాక చేసిన అప్పులు కట్టలేక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పాలకవర్గాలు మాత్రం చోద్యం చూస్తున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాలు సక్రమంగా కురువక సాగుచేసిన పంటలు కళ్లేదుటే ఎండిపోతుండడంతో రైతన్నలు విలవిలాడి పోతున్నారు. పగిడ్యాల మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో 6170 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట సాగు చేశారు. అయితే తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో దిగుబడి పూర్తిగా తగ్గిపోయి నష్టాల ఊబిలో కూరుకుపోయి కొట్టుమిట్టాడు తున్నారు. బోరు బావుల కింద సాగు చేసిన మొక్కజొన్న ఎకరాకు 15 నుంచి 20 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుందని, మెట్ట ప్రాంతంలో ఎకరాకు 5 నుండి 10 క్వింటాళ్లు మాత్రమే దిగబడి రావడంతో పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు దాదాపు రూ. 30 వేలు పెట్టుబడి అవుతుంది. ప్రస్తుతం క్వింటా మొక్కజొన్న ధర రూ.2 వేల నుండి రూ.2100 మాత్రమే వ్యాపారస్తులు కొంటున్నారు. వీటిలో కూడా నాసిరకంగా వచ్చిన పంటలు ఇంకా తక్కువ ధరకు కొంటున్నారని రైతులు వాపోతున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఖర్చులతో పాటు కౌలు అదనంగా ఎకరా రూ. 20 వేల నుంచి రూ. 25 వేల చెల్లించడంతో దిగుబడి లేక ఖర్చుల పెట్టుబడి రాక అప్పులే మిగులుతున్నాయని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వ మాత్రం సహాయక చర్యలు చేపట్టకపోవడంతో శోచనీయం. కరువు మండలాలుగా ప్రకటించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

దిగుబడి పూర్తిగా తగ్గి తీవ్రంగా నష్టపోయాను

వర్షాలు సక్రమంగా కురువకపోవడంతో సాగు చేసిన మొక్కజొన్న పంట దిగుబడి పూర్తి తగ్గి పోయింది. అప్పులు మిగులు తున్నాయి. మూడు ఎకరాల్లో రూ. 60 వేలు ఖర్చు చేసి మొక్కజొన్న పంట సాగు చేశాను. వర్షాలు లేక దిగుబడి సక్రమంగా రాలేదు. పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి.

- రైతు కుమ్మరి భూపాల్, పడమర ప్రాతకోట గ్రామం.

మాట్లాడుతున్న అఖిలప్రియ

సైనికుల్లా పని చేయాలి : మాజీ మంత్రి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కోరారు. ఆదివారం పట్టణంలోని శ్రీరామ కళ్యాణమండపంలో టిడిపి నియోజకవర్గ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమము ద్వారా నియోజకవర్గంలో నవంబర్ 1 నుంచి డిసెంబర్ 15 వరకు 45 రోజులపాటు ప్రజాక్షేత్రంలో పర్యటించనున్నట్టు తెలిపారు. భూమా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ టికెట్ భూమా అఖిలప్రియకే అని, కార్యకర్తలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా తమ సోదరి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు భార్గవ్ రామ్, భూమా బ్రహ్మానంద రెడ్డి, భూమా సందీప్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, మాజీ సర్పంచి అన్సర్ భాష, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, రంగనాయకులు, కూడాల నారాయణరెడ్డి, అనంత రామ సుబ్బారెడ్డి, యామగురప్ప, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని చింతలయపల్లె గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారినికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి ఆదివారం రెండు బోర్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలాయపల్లె గ్రామంలో తాగునీటి సమస్య గురించి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి రెండు బోర్లు వేయించారని చెప్పారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, అంబటి గురివిరెడ్డికి చింతలాయపల్లె గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

చింతలయపల్లె గ్రామంలో రెండు బోర్లు వేస్తున్న దృశ్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరగబడాలి

- 31న ప్రజారక్షణ భేరి బస్సు జాతా
- జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు తిరగబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరావు, సిఐటియు జిల్లా నాయకులు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 31న నందికొట్కూరులో జరిగే సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం రెండో రోజు జీపు జాతా నందికొట్కూరు మండలం కొణిదల గ్రామంలో మద్దిలేటి అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపికి కొమ్ముకాస్తున్న పార్టీలను వ్యతిరేకించాలని, ప్రజలు తిరుగుబాటుకు సిద్ధం కావాలన్నారు. నందికొట్కూరు పట్టణంలో నూతన రోడ్ల నిర్మాణంలో నాణ్యత లేకుండా కాంట్రాక్టర్లు వేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రజా ప్రణాళిక అమలుకు, అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈనెల 30 నుండి ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ప్రారంభమై 31న నందికొట్కూరు పట్టణానికి చేరుకుంటుందని తెలిపారు. ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 15న విజయవాడలో జరుగు సిపిఎం ప్రజారక్షణ భేరిని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెస్తరాజు, గోపాలకృష్ణ, డక్క కుమార్, కర్ణ, నరసింహులు, వేంకటేశ్వరులు, నాగన్న, ఆంజనేయులు, హరివర్ధన్, చంటి, సిఐటియు నాయకులు ఈశ్వరమ్మ, జయ, మదిలేటి, నరసింహులు, బొల్లెద్దుల ఏసేపు, కార్మికులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** ఈ నెల 31న నందికొట్కూరులో జరిగే ప్రజారక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జీపు జాతా పగిడ్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 31న నందికొట్కూరులో జరుగు బహిరంగ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. పెద్ద ఎత్తున సిపిఎం కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు మద్దిలేటి, ఆంజనేయులు, ఉశేనమ్మ, ఈశ్వరమ్మ, లక్ష్మన్న, కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నాగన్న తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** ఈ నెల 31న ప్రజారక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం

మిగతా 6వ పేజీలో...

మాట్లాడుతున్న నాయకులు ఎం.నాగేశ్వరరావు

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన అవసరమని, ఈ వ్యాధితో బాధ పడుతున్న చాలా మంది మహిళలు అవగాహన లేక సకాలంలో ఆసుపత్రులకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామకృష్ణ విద్యాసంస్థల డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షులు డా. నర్మదా, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.వసుధ రాణి, డా.మాధవిల ఆధ్వర్యంలో ఆదివారంపట్టణంలోని నర్మదా ఆసుపత్రిలో రొమ్ము క్యాన్సర్‌పైన అవగాహన, అల్ట్రా సౌండ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా రామకృష్ణ విద్యాసంస్థల డైరెక్టర్ విజయ లక్ష్మి హాజరై మాట్లాడారు. ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళా రొమ్ము క్యాన్సర్‌తో బాధ పడుతున్నారని తెలిపారు. మహిళలలో రొమ్ము క్యాన్సర్ 25 శాతం నుండి 32 శాతం ఉంటుందన్నారు. రొమ్ము క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటి కారణాలను, లక్షణాలను వివరించారు. అనంతరం అల్ట్రా సౌండ్ పరీక్షలను డాక్టర్లు లలిత, భాగ్యలక్ష్మీలు నిర్వహించారు. ఐఎంఏ మహిళా విభాగం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా నియమితులైన వైద్యులు కల్పనా, సరిత, ధనలక్ష్మి, శశి కిరణ్‌లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ పింక్ హెల్త్ విభాగం గౌరవాధ్యక్షులు నాగమణి, అధ్యక్షులు డాక్టర్ అరుణ, డాక్టర్ అనూష గింజూపల్లి తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

రూ. 10 లక్షలతో టెన్నిస్ కోర్టు : చైర్మన్

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనకాల రూ. 10 లక్షలతో టెన్నిస్ కోర్టు ఏర్పాటు చెయ్యనున్నట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనకాల టెన్నిస్ కోర్టు ఏర్పాటు చేయబోయే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కృషితో పట్టణంలో షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. అలాగే టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, స్నూకర్, జిమ్, స్విమ్మింగ్ పూల్ క్రీడలకు సంబంధించిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఇప్పటికే పూర్తయిందని, అతి త్వరలో మంత్రి చేతుల మీదుగా ప్రారంభించి క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తామన్నారు. క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై శరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ బాలచంద్ర రెడ్డి, కౌన్సిలర్ రమణ, డిఇ రసూల్, కాంట్రాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రముఖులకు స్వామి అమ్మవార్ల జ్ఞాపికలను అందజేస్తున్న ఇఒ పెద్దిరాజు తదితరులు

శ్రీశైలంలో ప్రముఖులు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. స్వామి అమ్మ వార్లను దర్శించుకున్న ప్రముఖులలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) ప్రకాష్ సింగ్, భువనేశ్వర్ ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ భూపాల్ రెడ్డి, గుజరాత్ రాష్ట్ర కన్జ్యూమర్ డిస్ప్యూట్స్ రీ డ్రెస్సుల కమిషన్ ప్రెసిడెంట్ ఎంజె మెహతా, సెంట్రల్ టాక్స్, కస్టమ్స్ హైదరాబాద్ జోన్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్‌లు వారి వారి కుటుంబాల సమేతంగా దర్శించుకున్నారు. వీరు విడివిడిగా స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం ముందుగా స్వామివారిని, ఆ తర్వాత అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు.

శ్రీశైలంలో భక్తుల రద్దీ

శ్రీశైల క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. శని, ఆది వారాలు వరుస సెలవు దినాలు కావడంతో తెలుగు రాష్ట్రాల నుండే గాక కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. స్వామి వారి స్పర్శ దర్శనం కోసం క్యూలైన్లోని భక్తులను, స్పర్శ దర్శనం టికెట్ కలిగిన క్యూ లైన్ భక్తులను విడతలవారీగా దర్శనానికి పంపించారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు మంచినీరు, పాలు, బిస్కెట్లు, అల్పాహారంలో సాంబారు అన్నం అందజేశారు. భక్తుల రద్దీకి అనుకూలంగా అవసరమైన లడ్డు ప్రసాదాలు అందించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు తెలిపారు. క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వాహన అధికారి ఎప్పుటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. క్షేత్రంలోని దుకాణాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

మహానందిలో పోటెత్తిన భక్త జనం

మహానంది : మహానంది ఆలయానికి భక్తులు పోత్తారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గ్రహణం అనంతరం తెల్లవారుజామున సంప్రోక్షణ అనంతరం దర్శననానికి అనుమతి ఇచ్చారు. క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది.

సిల్వర్ మెడల్ సాధించిన కొంగర పల్లి వెంకటనా రాయణ

ఆసియా రోయింగ్ పోటీల్లో సత్తా చాటిన ప్యాపిలి క్రీడాకారుడు

ప్రజాశక్తి -ప్యాపిలి

చైనాలో ఆన్లైన్ వేదికగా జరుగుతున్న పారా ఆసియా రోయింగ్ మిక్స్ డ్ డబుల్ స్కల్స్ లో ప్యాపిలి క్రీడాకారుడు కొంగరపల్లి వెంకటనారాయణ సత్తా చాటి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ నెల 26 నుంచి 28 వరకు జరిగిన జాతీయ స్థాయి పారా రోయింగ్ పోటీల్లో భారత తరపున అనిత, కొంగరపల్లి వెంకట నారాయణ పాల్గొన్నారు. రెండు కిలోమీటర్ల దూరాన్ని 8 నిమిషాల 50 సెకండ్లలో పూర్తి చేసి సిల్వర్ మెడల్ సాధించారు. వీరికి ట్విట్టర్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు నవంబర్ 1న ప్రధానమంత్రిని కలవడానికి అపాయింట్మెంట్ ఇచ్చారు. దేశానికే గర్వకారణమైన మెడల్స్ తీసుకొచ్చిన కె.వెంకట నారాయణను ప్యాపిలి ప్రజలు అభినందించారు.

పట్టు పరిశ్రమ సాగుతో అధిక ఆదాయం

- పట్టు పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పరమేశ్వరి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రత్యామ్నాయ పంటల్లో భాగంగా జిల్లాలో పట్టు సాగును ప్రోత్సహించి అధిక దిగుబడులు, అధిక ఆదాయం పొందాలని పట్టు పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పరమేశ్వరి అన్నారు. ఆదివారం ఆమె ప్రజాశక్తి విలేకరితో మాట్లాడారు. రైతులు జాగ్రత్తగా పట్టు సాగు చేసుకుంటే మంచి ఆదాయం వస్తుందన్నారు. ఈ ఏడాది ఆత్మకూరు మండలం ఇందిరేశ్వరం గ్రామ రైతు ఎస్. వెంకట రావు పట్టు పంట సాగు చేశాడని, 600 పట్టు గుడ్లకు 500 కేజీల పట్టు గుళ్ళ ఉత్పత్తి సాధించాడన్నారు. పట్టు గుళ్ళకు మంచి ధర మార్కెట్‌లో ప్రస్తుతం ఉందన్నారు. కేజీ పట్టు గుళ్ళు 457 రూపాయలు ఉందని వెల్లడించారు. రైతు వెంకటరావు ఒక్క పంటలోనే పెట్టుబడులు పోగా దాదాపు లక్షా 50 వేలు ఆదాయం పొందాడని చెప్పారు. జిల్లాలోని రైతులు ప్రత్యామ్నాయ పంటల్లో భాగంగా పట్టు సాగు చేపట్టాలని సూచించారు.

సభ్యుల సహకారంతోనే సేవా సంస్థ అభివృద్ధి

ప్రజాశక్తి - పాణ్యం

సభ్యుల సహకారంతో మానవ స్వచ్ఛంద సేవా సంస్థను అభివృద్ధి పథంలో నడిపించవచ్చని మానవత అధ్యక్షులు వాసుదేవ రెడ్డి తెలిపారు. ఆదివారం కెఆర్‌ఆర్ ఉన్నత పాఠశాలలో మండల సభ్యులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గోపి, విజయరావ్, సుధాకర్, రమణ, బాలయ్య,చాంద్ తదితరులు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి పేదవారికి, అత్యవసర పరిస్థితులలో ఉన్న వారికి అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు టి. నాగేంద్రప్ప రూ.20 వేలు విరాళంగా అందజేశారు. నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో హైందవ శక్తి సభ్యులు, మానస సభ్యులు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'ని విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జివిఆర్ ఫంక్షన్ హాల్లో టిడిపి నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణపై బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నవంబర్ 1 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, బాబుతో నేను కార్యక్రమాలను నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ లెవెల్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, కుటుంబ సాధికారిక సారథులు కలిసి మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తున్నారని, ఓటమి భయంతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. జగన్ చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు వివరించాలని, రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి, మాజీ ఎంపీపీ అంబాల రామసుబ్బారెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు బంగారుపు శీనయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్, జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు పివి.కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, కాపుల పల్లె, పాతపాడు సర్పంచులు తులసి రెడ్డి, బెడదల మహేశ్వరరెడ్డి, నాయకులు నంద్యాల రామేశ్వర రెడ్డి, అమడాల మద్దిలేటి, విఆర్ లక్ష్మిరెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి ఉగ్రసేనారెడ్డి, రాయలసీమ సలాం, బండి మౌళీశ్వర రెడ్డి, ఎర్రగుడి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జ్‌లు, భూత్ లెవెల్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, కుటుంబ సాధికారిక సారథులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు, రెండు బర్రెలు, దూడలు, గడ్డివాములు కాలిపోయి నష్టపోయిన బాధిత రైతు విజయ భాస్కర్ రెడ్డికి రూ. 20 వేలు ఆర్థికసాయాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదివారం అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటాపురం నాయకులు కుందూరు నాగేశ్వర్ రెడ్డి, సింగారెడ్డి లక్ష్మిరెడ్డి, సుధాకర్, మధుసూదన్ రెడ్డి, సందీప్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలుడు మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండలంలోని బందార్లపల్లె గ్రామానికి చెందిన గోగుల రామచంద్ర కుమారుడు గోగుల ప్రవీణ్ (13) కనిపించడం లేదని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న ప్రవీణ్ శనివారం ఉదయం బందార్లపల్లె సమీపంలో గల పాఠశాలకు స్కూల్‌కు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాలేదన్నారు. బాలుడి అచూకీ తెలిసిన వారు 9121101179, 9121101173 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

'మోయిన్ మొబైల్స్'లో దీపావళి అద్భుత ఆఫర్లు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని కేజీ రోడ్ పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో గల మోయిన్ మొబైల్స్‌లో దీపావళి పండగను పురస్కరించుకొని అన్ని రకాల మొబైల్ ఫోన్లపై అద్భుత ఆఫర్లను ప్రకటిస్తున్నట్లు ప్రొఫైటర్ మోయిన్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.15 వేలు విలువ గల 5జి ఫోన్ కేవలం రూ.10,999లకు, రూ.18 వేలు విలువ గల వివో 5జి ఫోన్ కేవలం రూ.12,999లకు, వివో వి-29 లేటెస్ట్ మొబైల్ బజాజ్ డీపి రూ.9,499లకు మాత్రమే అందిస్తున్నట్లు తెలిపాఉ. స్మార్ట్ ఫోన్, వివో వి-29 లేటెస్ట్ మొబైల్ బజాజ్ డీపీ కేవలం రూ.4,999 మాత్రమేనని, రూ.10 వేలు విలువ గల 4 జిబి రామ్ స్మార్ట్ ఫోన్ కేవలం రూ.6,999లకు అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాల మొబైల్ యాక్సెసరీస్ పై 40 శాతం డిస్కౌంట్, మొబైల్స్ కొనుగోలుపై బ్లూటూత్, ఇయర్ బర్డ్స్, స్మార్ట్ వాచెస్, మరెన్నో బహుమతులు ఉన్నాయని తెలిపారు. అన్ని రకాల ఫైనాన్స్ ఇఎంఐ పద్ధతిలో లభించునని పేర్కొన్నారు. పట్టణ, పరిసర గ్రామాల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోయిన్ మొబైల్స్ షాప్

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని పాలసాగరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరిగింది. 1973లో ఈ పాఠశాలను స్థాపించి ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశలో తమ మధుర స్మృతులను గుర్తు చేసుకుని ఒకరికొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఇంతటి ప్రయోజకులను చేసిన గురువులందరికీ పాదాభివందనాలు చేస్తూ, జ్ఞాపికలు, శాలువాలు, దండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎస్‌సి విద్యార్థి, నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్‌వి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ విజయానికి కారణమైన గురువులందరికీ పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ పాల సాగరం హైస్కూల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయుడు శివారెడ్డి స్వర్ణోత్సవ సంబరాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘ నాయకులు జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం, జయచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగరాజు, ప్యాపిలి శ్రీధర్, పిట్టం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు తిప్పపై మట్టి అక్రమ తవ్వకాలు

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆలమూరు తిప్ప వద్ద మట్టి అక్రమ తవ్వకాలు ఆదివారం జోరుగా సాగాయి. మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆలమూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఆదివారం, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలు వచ్చాయంటే చాలు ఇష్టానుసారంగా ఆలమూరు తిప్పతోపాటు సమీప ప్రాంతాల నుండి ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నాడు. ఇందులో భాగంగానే ఆదివారం ఆలమూరు తిప్పపై జెసిబితో మట్టిని పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఆలమూరు గ్రామంతో పాటు సమీప గ్రామాలకు యదేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు. ఆలమూరు గ్రామంతో పాటు పలు ప్రాంతాలలో కొందరు వ్యక్తులు మట్టి వ్యాపారం దందా కొనసాగిస్తున్నారు. మట్టి తవ్వకాలను అడ్డుకోవాల్సిన సంబంధిత అధికారులు తెలిసీతెలియనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఆలమూరు తిప్పతో పాటు మండలంలోని పలు ప్రాంతాలలో మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎర్రమట్టిని తవ్వి ట్రాక్టర్‌లో వేస్తున్న దృశ్యం

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి : జెఎసి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. నందికొట్కూరు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి మెంబర్ వైడిఆర్ స్వామి మాట్లాడుతూ రోడ్డుపై అడ్డంగా నిలబెట్టిన స్కూటర్ తీయాలని హారన్ కొట్టిన బస్సు డ్రైవర్ రామ్‌సింగ్‌ను కొంతమంది విచక్షణారహితంగా దాడి చేయడం దారుణమన్నారు. బాధిత డ్రైవర్‌కు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో కెవి గౌడ్, ఎంఎం భాష, జయన్న, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, శ్రీరాములు, మద్దిలేటి, పాపిరెడ్డి, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలి ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ ఐవిఆర్ రెడ్డి డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డోన్ డిపో ఎదుట గేట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం డోన్ డిపో జేఏసీ అధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డోన్ డిపో గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ ఐవిఆర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అబ్దుల్ సమ్మద్

'ఉర్దూ రతన్' అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - నంద్యాల

ప్రతిష్టాత్మకమైన 'ఉర్దూ రతన్' అవార్డుల కోసం నంద్యాల కార్వానే ఉర్దూ దరఖాస్తులు ఆహ్వానించింది. ఆదివారం సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్ ఆధ్యక్షతన దరఖాస్తు ఫారాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం సంయుక్త రాష్ట్రాల ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ డా. ముహమ్మద్ నౌమాన్ సౌజన్యంతో వివిధ రంగాల్లో ఉర్దూ భాషకు సేవ చేసిన ప్రముఖులకు ఉర్దూ రతన్ అవార్డుతో సన్మానిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ ఉర్దూ కవి అల్లమా ఇగ్బాల్ జయంతి సందర్భంగా నవంబర్ 9న నంద్యాల వివేకనంద ఆడిటోరియంలో ప్రముఖులచే ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఉర్దూ సాహిత్య సేవ చేసిన వారికి, రాయల సీమ స్థాయిలో ఉర్దూ టీచర్లకు, కర్నూలు, నంద్యాల జిల్లా స్థాయి టీచర్లకు, సర్వశిక్షా అభియాన్ వాలంటీర్లకు, రాష్ట్ర స్థాయి ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు ఉంటాయని తెలిపారు. ఎపి ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ షుకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా నంద్యాలలో ఉర్దూ భాష అభివృద్ధికి కార్వానే ఉర్దూ లాంటి స్వచ్ఛంద సేవలు ఎనలేని సేవ చేస్తున్నారని అభినందించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలాముల్లా నిర్వాహకులను ప్రశంసించారు. దరఖాస్తులు ఈ రోజు నుండి నవంబర్ 4వ తేది వరకు స్థానిక ఉర్దూ లైబ్రరీలో లభిస్తాయని, మరిన్ని వివరాలకు సెల్ 9059590071 సంప్రదించాలని తెలిపారు. నవంబర్ 12న రాష్ట్ర స్థాయి ఉర్దూ సెమినార్‌లో 'ఉర్దూ సాహిత్యంలో ప్రముఖ ఉర్దూ కవి అల్లమా ఇగ్బాల్ ఉర్దూ సాహిత్య పరంగా చేసిన సేవలు" అంశంపై పత్రం సమర్పించుటకు ఎన్నికైన ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి.అబ్దుల్ అజీజ్ ను అబ్దుల్ సమద్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి సి.అబ్దుల్ అజీజ్, డా.అంజద్, అంజద్ షరీఫ్ ,సయ్యద్ జమీలుద్దీన్, ఎండి.ఇబ్రాహిం, రెహానా పర్వీన్, భాను, నవాజ్ బాషా ఎండీఎగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

వైసిపి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఆదివారం కొలిమిగుండ్లలోని నాలుగోళ్ల దగ్గర ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి ఎర్రబోతుల వెంకటరెడ్డి 20 సంవత్సరాలుగా అధికారంలో లేకున్నా మండల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వర్ రెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, ఎంపిటిసి వెంకటరమణ, సర్పంచి శివ రాముడు, కలవటాల తిమ్మారెడ్డి, ఎంకె నాయుడు, ఎంఆర్పిఎస్ నాయకులు నాగేశ్వరరావు, పేరం నానితోపాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ బాధ్యత అని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చాగలమర్రి, మల్లెవేముల, చిన్నబోధనం, తిప్పనపల్లె గ్రామాలలో రూ.34 కోట్ల చేపట్టిన అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి వీరభద్రుడు స్వగృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ జరిగిందన్న ప్రతిపక్ష నాయకులకు ఈ అభివృద్ధి కన్పించడం లేదా అని ప్రశ్నించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రోటోకోల్ ప్రకారం పాల్గొన్నానని, మాజీ మంత్రికి ప్రోటోకోల్ గురించి అవగాహన లేకపోవడం సిగ్గుచేటన్నారు. చిల్లర రాజకీయాలు చేసేవారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులు వల్ల కేసీకి నీటిని విడుదల చేయలేకపోయామని, రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని పంటలను కాపాడుకొనేందుకు దశల వారిగా ఆరుతడి పంటలకు నీరు వదులుతున్నామని చెప్పారు. నవంబర్ 7న జరిగే సామాజిక యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు తులసమ్మ, యామ నరసమ్మ, ఉపసర్పంచ్ సోహెల్, జడ్‌పిటీసి లక్ష్మిదేవి, జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మహిళా సాధికారత సంస్థ రాష్ట్ర డైరెక్టర్ శ్రీవిద్య, సింగల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్,పిఆర్ డిఈ నరసింహులు, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఈఓఆర్‌డి సుదర్శన్ రావు, ఎంఈవో అనురాధ, వైసిపి నాయకులు వైస్ ఎంపిపి రఫి, ఎంపీటీసీలు పత్తినారాయణ, వెంకటరాముడు, లక్ష్మిరెడ్డి, ఫయాజ్, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్ : నేడు నంద్యాల పట్టణం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాధికారులందరూ హాజరు కావాలని తెలిపారు. మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : జడ్పిటిసి

ప్రజాశక్తి - కొత్తపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కొత్తపల్లిలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను క్షుణ్ణంగా వివరించినప్పుడే ప్రజలకు అర్థమవుతుందన్నారు. మాజీ వైస్ ఎంపిపి మహబూబ్ బాషా, జెఎసి కన్వీనర్ నాగలక్ష్మి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, సర్పంచులు జమీలాబి, బాల ఎల్లయ్య, ఎంపిటిసిలు స్రవంతి, బాలరాజు, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాగ ఎల్లయ్య, నాగంపల్లి సొసైటీ సభ్యులు అచ్చిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ నాగన్న, నాయకులు నారాయణరెడ్డి, చింతమాను శ్రీనివాసులు యాదవ్, రవీంద్రారెడ్డి, రామిరెడ్డి, ముని, రమేష్ బాబు, జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పిటిసి

కళ్లకు గంతలు కట్టుకొని టిడిపి నిరసన

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా న్యాయం గెలవాలని కోరుతూ జగనాసుర చీకటి పాలనకు వ్యతిరేకంగా మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి స్థానిక శ్రీరామ కళ్యాణమండపంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియతో పాటు పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, మాజీ సర్పంచ్ అన్సర్ భాష, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని తదితరులు ఉన్నారు. **పాములపాడు :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పిలుపు మేరకు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశానుసారం తెలుగు యువత మండల అధ్యక్షుడు మధు కృష్ణ ఆధ్వర్యములో నిజం గెలవాలి అనే కార్యక్రమం చేపట్టారు. నాయకులు జయమ్మ, శివ, ఉస్మాన్ బాషా, గురుస్వామి, ఖాసీం సాహెబ్ తదిరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** నిజం ఎప్పటికైనా గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, టిడిపి నాయకులు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు టిప్ టాప్ కలాం, అన్వర్ సాహెబ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బనగానపల్లె : కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే

పాములపాడు : కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు, మహిళలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరగబడాలి

5వ పేజీ తరువాయి...బేతంచెర్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి కొత్త బస్టాండ్ వరకు కరపత్రాల పంపిణీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు ఎస్‌కె భాషా అధ్యక్షత వహించారు. సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎల్లయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, కిట్టు, మద్దిలేటి, రషీద్, కైఫా భాష, మదిలేటి స్వామి, పుల్లయ్య, హుస్సేన్ భాష, సుబ్బయ్య, మద్దయ్య పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఈ నెల 31న ఆత్మకూరు పట్టణంలోని పాత బస్టాండులో జరిగే ప్రజారక్షణభేరి బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందర సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార జీపు జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.ఏసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.రామ్ నాయక్, జి.నాగేశ్వరావు, ఎన్.స్వాములు, పాల శివుడు, గణపతి, మహమ్మద్, స్వాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పి.సుధాకర్ అధ్యక్షతన మండలంలోని కురుకుంద, వడ్ల రామాపురం, ఎస్‌ఆర్ పేట, ఇందిరేశ్వరం, వెంకటాపురం, కిష్టాపురం, అమలాపురం, సిద్దపల్లె, ముష్టపల్లె, బాపనంతాపురం, నల్ల కాలువ, కొత్త రామాపురం, కరివేన గ్రామాలలో ప్రచార జాతా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి నరసింహ నాయక్, మండల నాయకులు మా భాష, రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్న, నాయకులు సలాం, నూరు బాషా, మంగయ్య, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** మండలంలో సిపిఎం ప్రచార జాతాను సీనియర్ నాయకులు రామేశ్వరావు జెండాను ఊపి ప్రారంభించారు. ఈ జాతా నాగంపల్లి, లింగాల, ఇస్కాల, ఎర్ర గూడూరు, బానముక్కల, బానకచెర్ల, వేంపెంట, మద్దూరు, మిటకందాల, తుమ్మలూరు, జూటూరు, కృష్ణరావుపేట, రుద్రవరం, పాములపాడు మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా రామేశ్వరావు, సిపిఎం సీనియర్ నాయకులు రాజశేఖర్‌లు మాట్లాడారు. ఈ నెల 31న ఆత్మకూరులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి డి.సోమన్న, వెంకటేశ్వర రావు, బాలయ్య, బాల యేసు, ఎస్సార్ వెంకటరమణ, రంగస్వామి, జయరాజు, బి.రవణమ్మ, నీలమ్మ, రవి, అంజలి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్:** జూపాడు బంగ్లా మండలంలోని బాస్కరాపురం, బంగ్లా, బన్నూరు, తరిగోపుల, లింగాపురం, పారుమంచాల, తంగడంచ, మండ్లెం గ్రామాల్లో సిపిఎం మండల నాయకులు ఎం. కర్ణ అధ్యక్షతన ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భాస్కర్ రెడ్డి, గోపాలకృష్ణ, మండల కన్వీనర్ శ్రీనివాసులు, నరసింహ, ఏసన్న, ప్రసాద్, దేవరాజ్, ఎస్ఎఫ్ఐ కుమార్, హరి చరణ్, రామిరెడ్డి, రాము, శివ మౌలాలి, నాగన్న, రైతు సంఘం నాయకులు రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : మాట్లాడుతున్న నాయకులు

ఆత్మకూరు : మాట్లాడుతున్న నాయకులు

పాములపాడు : మాట్లాడుతున్న నాయకులు

మహారాజశ్రీ ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No.17/2021 In O. S. No.114/2015

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆళ్లగడ్డ
R/its చీఫ్ మేనేజర్. ...DHr

V/S

G. సత్యరాజు
G. జయంతు. ...J Drs

వేలం ప్రకటన

పై నెంబరు గల అమలు అర్జీలో ఈ క్రింది కనబరిచిన షెడ్యూల్ గల భూమి కోర్టు వారి ఎదుట 17-11-2023 వ తేదీన ఉదయం 10:30 నుండి 5 గంటల వరకు వేలం నిర్వహించబడును. వేలంలో పాల్గొనదలచిన వారు 17-11-2023 వ తేదీన పై కోర్టు నందు వేలంలో పాల్గొనవలసిందిగా యావన్మందికి కోరడమైనది.

షెడ్యూలు

నంద్యాల డిస్ట్రిక్ట్ నంద్యాల రి.డి. ఆళ్లగడ్డ సబ్ రి.డి. ఓబుళంపల్లి గ్రామం ఆళ్లగడ్డ మండలంలో చేరిన J Drs ల యొక్క హక్కు, అనుభవంలోని భూముల వివరం
సర్వే నెం. 105 ఎ. 2.94 సెంట్స్
సర్వే నెం. 111 ఎ. 0.96 సెంట్స్
సర్వే నెం. 109 ఎ. 7.47 సెంట్స్
తూర్పు : ఆచారి భూమి, పడమర : ఏసోబు భూమి
ఉత్తరం : వంక, దక్షిణం : కాల్వ
మార్కెట్ విలువ : రూ.1,50,000/- Per Acre
DHr విలువ : రూ.2,00,000/- Per Acre
అమీనా విలువ : రూ.3,00,000/- Per Acre

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వేలం తేది : 17-11-2023

ఇట్లు
పి.యస్.మహబూబ్ బాష,
DHr అడ్వకేట్,
చాగలమర్రి, నంద్యాల - జిల్లా.